విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన **తేది.01.05.2019.**

రెండు కార్లను దొంగిలించిన రెండు కేసులలో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.542/2018 సెక్షన్ 379 ఐపిసి,** సి.సి.నెం.23/2019 **రెండవ కేసు క్రైం.నెం.547/2018 సెక్షన్ 379 ఐ.పి.సి,** సి.సి.నెం.22/2019 కేసులలో నిందితుడైన తమిళనాడు రాష్ట్రం, మధురై జిల్లా, అనయార్ గ్రామానికి చెందిన ఆర్ముగం పరమేశ్వరన్(38)పై ది.01.05.2019న 1వ అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మొదటి కేసులో రూ.2,000 జరిమానా మరియు రెండు కేసులో ఐదు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

మొదటి కేసుకు సంబంధించి విజయవాడ, మున్సిఫల్ ఎంప్లొయిస్ కాలనీకి చెందిన జోగి వెంకటేశ్వర రావు అను అతను తనకు ఉన్నటువంటి ఎపి16సియఫ్5557 నెంబరు గల కారును తను ఉంటున్న ఇంటి ముందు ది.05.09.2018న మధ్యహ్నం 12.30 గంటలకు పార్క్ చేసి కారు తాళాలు ఇంటిలో ఇచ్చి హైదరాబాద్ వెళ్ళి తిరిగి మరుసటి రోజు ఇంటికి వచ్చి తన కారును చూడగా ఇంపి ముందు పెట్టిన కారు కనిపించలేదు.

రెండవ కేసుకు సంబంధించి విజయవాడ, ఎన్.టి.ఆర్ కాలనీకి చెందిన ఐతాబత్తుల అశోక్ కుమార్ అను అతను తనకు ఉన్నటువంటి ఎపి29సిసి6682 నెంబరు గల కారును ది.07.08.2018న సాయంత్రం తన ఇంటి ముందు పార్క్ చేసి మరుసటి రోజు ఉదయం తన కారును చూడగా కనిపించలేదు. పై నిందితుడు ఎవరికీ అనుమానం రాకుండా రాత్రి సమయంలో పై రెండు కార్లను దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన రెండు దొగతనాలపై మాచవరం పోలీస్‌స్టేషన్‌లో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా తిరుపతి పోలీసు వారు నిందితుని ది.16.10.2018న అరెస్ట్ చేయగా సదరు పై రెండు కేసులకు సంబందించి పి.టి వారెంట్‌పై నిందితుడిని కోర్టులో హాజరుపరచడమైనది.

పై రెండు కేసులకు సంబంధించి నిందితుడైన తమిళనాడు రాష్ట్రం, మధురై జిల్లా, అనయార్ గ్రామానికి చెందిన ఆర్ముగం పరమేశ్వరన్(38) కోర్టులో నేరం ఒప్పుకున్నందున 1వ అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి.బాలవెంకట కోటేశ్వర రావు గారు, ఈ రోజు అనగా ది.01.05.2019న నిందితునకు మొదటి కేసులో రూ.2,000 జరిమానా మరియు రెండు కేసులో ఐదు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---××---